Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

స్పాట్ ఎడిషన్

epaper.telanganaveena.com    హైదరాబాద్    శుక్రవారం    21.06.2024

## పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి సీఎం రేవంత్..

# కాంగ్రెస్‌లోకి ఆహ్వానం!

తెలంగాణవీణ, హైదరాబాద్

తెలంగాణలో బీఆర్ఎస్‌కు మరో షాక్ తగిలే అవకాశం ఉంది. అసెంబ్లీ మాజీ స్పీకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్లారు. వీరి భేటీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా ఉన్నారు. తాజా రాజకీయాలపై చర్చల అనంతరం పోచారంను కాంగ్రెస్‌లో చేరాలని సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించినట్లు సమాచారం. దీంతో పోచారం శ్రీనివాస్ రెడి హస్తం గూటికి చేరడం దాదాపు ఖాయమైనట్టేనని చర్చ నడుస్తోంది. ప్రస్తుతం పోచారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నారు.



# డిప్యూటీ సీఎం

## పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు



తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

* అటవీ సంపద పరిరక్షణ కోసం ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధం చేయాలన్న పవన్
* మడ అడవుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచన
* ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం కాకుండా పక్కాగా పరిరక్షించాలంటూ ఆదేశాలు

అటవీ సంపద పరిరక్షణ కోసం ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. మడ అడవుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, వాటిని ధ్వంసం చేసే వారిని ఉపేక్షించవద్దని స్పష్టం చేశారు. అటు ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం కాకుండా పక్కాగా పరిరక్షించాలన్నారు. గ్రామాల్లో మరింత విస్తృతంగా అభివృద్ధి జరిగేలా ఈ పథకం వినియోగించుకోవాలని సూచించారు. ఇక తాజాగా శాసన సభ్యుడిగా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. పవన్ కల్యాణ్‌ను ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి.. ఆహ్వానించగానే సభ హర్షధ్వానాలతో మారుమోగింది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ సభ్యులు చప్పట్లు కొడుతూ లేచి నిల్చున్నారు. ఆయనకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు.

## అరవింద్ కేజ్రీవాల్‌కు షాక్.. బెయిల్‌పై స్టే విధించిన కోర్టు..

తెలంగాణవీణ,జాతీయం

* దిగువ కోర్టు మంజూరు చేసి బెయిల్ పై హైకోర్టు స్టే
* విడుదలైతే దర్యాప్తుపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్న ఈడీ
* కేసుపై విచారణ పూర్తయ్యే వరకు ట్రయల్ కోర్టు ఆదేశాలు అమలు కావని స్పష్టం చేసిన హైకోర్టు



మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు దిగువ కోర్టు నుంచి మంజూరైన బెయిల్‌పై హైకోర్టు స్టే విధించింది. కేసు విచారణ వరకు బెయిల్‌పై హైకోర్టు స్టే విధించింది. కేజ్రీవాల్ బెయిల్‌పై విడుదల చేసిన ఉత్తర్వులను ఈడీ ఢిల్లీ హైకోర్టులో సవాలు చేసింది. కేజ్రీవాల్ ముఖ్యమంత్రి వంటి ప్రధాన పదవిని కలిగి ఉన్నారని.. ఇప్పుడు ఆయనను విడుదల చేస్తే..దర్యాప్తుపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఈడీ తన SLP లో పేర్కొంది. కేజ్రీవాల్ తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనను తోసిపుచ్చిన హైకోర్టు.. పిటిషన్‌పై ముందస్తు విచారణ అవసరం లేదని పేర్కొంది.కేసుపై విచారణ పూర్తయ్యే వరకు ట్రయల్ కోర్టు ఆదేశాలను అమలు చేయబోమని హైకోర్టు తెలిపింది. ఈ కేసుపై విచారణ పూర్తయ్యే వరకు కేజ్రీవాల్ జైలు నుంచి బయటకు రాలేరని స్పష్టంగా అర్థమవుతోంది. ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు షరతులతో కూడిన సాధారణ బెయిల్‌ను కేజ్రీవాల్‌కు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అవసరమైతే విచారణకు పూర్తిగా సహకరించాలని కోర్టు పేర్కొంది. కేజ్రివాల్ కు బెయిల్ మంజూరు కావడం ఈడీకి ఏమాత్రం ఇష్టం లేదు. నిజానికి, మద్యం పాలసీ కేసులో కేజ్రివాల్ లంచం డిమాండ్ చేసినట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ఈడీ చెబుతోంది.

## టాటా ఎయిర్‌లైన్ కంపెనీకి మళ్లీ నోటీసు.. 15రోజుల్లో తప్పు సరిదిద్దుకోవాలని సూచన

* ఎయిర్ ఇండియాకు నోటీసులు
* ప్రయాణికుల ఆహార నాణ్యత పెంచుకోవాలి
* 15రోజుల్లో తప్పులు సరిదిద్దుకోవాలని సూచన

## పసిడి ప్రియులకు షాక్.. తెలుగు రాష్ట్రాల్లో భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు.. కొనేది ఎట్లా..

## నారాయణ కాలేజీ గోడ దూకేందుక ప్రయత్నించి విద్యార్థి మృతి




తెలంగాణవీణ, హైదరాబాద్

ప్రమాదవశాత్తు ఇంటర్ విద్యార్థి మృతిచెందిన విషాద ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తనకు ఇష్టం లేకపోయినా తల్లిదండ్రులు తనను హాస్టల్ ల్లో వేశారంటూ గిరీష్ కుమార్ అనే విద్యార్థి గురువారం అర్ధరాత్రి కళాశాల గోడ దూకేందుకు ప్రయత్నిం చారు. ఈ క్రమంలోన గోడపై ఉన్న విద్యుత్ తీగలు గిరీష్ కుమార్ తలకు తగలడంతో అతడు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. అయితే, గిరీష్ విగత జీవిగా పడి ఉండటాన్ని చూసిన తోటి విద్యార్థులు కాలేజీ యాజమాన్యానికి సమాచారం అందజేశారు. అనంతరం హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. శుక్రవారం ఉదయం ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అప్పటి వరకు తమతో ఉన్న గిరిష్ కుమార్ మృతి చెంద డంతో తోటి విద్యార్థులు తీవ్ర విషాదంలో మునిగి పోయారు...

## ఘోరప్రమాదం.. నలుగురు మృతి



తెలంగాణవీణ,జాతీయం

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం సిమ్లా జిల్లా జుబ్బల్‌లో శుక్రవారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న RTC బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో నలుగురు చనిపోయారు. మృతుల్లో బస్సు డ్రైవర్, కండక్టర్ ఉన్నారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, స్థానికులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను జుబ్బల్‌లోని ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉంది

## పొంగులేటి తో బీఆర్ఎస్ MLA బండారి లక్ష్మారెడ్డి



## కడుపునొప్పితో ఎమ్మెల్యే భార్య ఆత్మహత్య



తెలంగాణవీణ, కరీంనగర్

తెలంగాణలోని కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య రూపాదేవి ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. అల్వాల్‌లోని ఆమె ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అనారోగ్య సమస్యలతోనే రూపాదేవి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. తీవ్ర కడుపునొప్పి సమస్యతో రూపాదేవి కొంతకాలంగా బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రెండు రోజులుగా స్కూల్‌కు సెలవు తీసుకుని ఇంట్లోనే ఉన్నారు. రూపాదేవి కుటుంబ సభ్యుల స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డు చేశారు.

## అసెంబ్లీ వద్ద జగన్ కు చేదు అనుభవం



తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

పులివెందుల ఎమ్మెల్యే గా ప్రమాణ స్వీకారం చేసేందుకు వెళ్తున్న మాజీ సీఎం జగన్ కు అసెంబ్లీ వద్ద ఆయనకాన్వాయ్ కి ఫాలో అవుతూ జగన్ మామయ్య.. జగన్మామయ్య' అంటూ కామెంట్లు చేస్తూ కొందరు కేకలు వేసి ఫొటోలు,వీడియోలు తీశారు.అనంతరం అసెంబ్లీ వెనుక గేటునుంచి లోపలికి వెళ్లి సభలో ప్రమాణ స్వీకారం చేసిన జగన్....

## కవిత జ్యుడీషియల్ కస్టడీని మరోసారి పొడిగించిన న్యాయస్థానం



తెలంగాణవీణ, హైదరాబాద్

* కవితను వర్చువల్‌గా కోర్టు ముందు హాజరుపరిచిన సీబీఐ
* ఆమె కస్టడీని పొడిగిస్తూ రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు ఉత్తర్వులు
* నాలుగు నెలలుగా జైల్లోనే కవిత